నిరసన వ్యక్తం చేస్తున్న సంఘం నాయకులు, విద్యార్థులు

కళాశాలల్లోనూ 'భోజనం' పెట్టాలి

పరకాల, సెప్టెంబర్ 12: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో తమకు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ముక్కెర ముఖేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల్లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఎక్కువగా ఉంటారని, వారి చదువును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే కాలేజీల్లో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేసేలా చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు చేసేందుకు వెనుకాడబోమన్నారు. కార్యక్రమంలో పరికి అన్వేష్, అరవింద్, శరత్, చరణ్, జోసెఫ్, స్వచ్ఛంద, సలోనీ, శ్వేత పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్‌రావు

'ఓపెన్' పోస్టర్ ఆవిష్కరణ

పరకాల, సెప్టెంబర్ 12: పట్టణంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్‌ను జిల్లా కోఆర్డినేటర్ మూరాల శంకర్‌రావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లను పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 9949143485, 8074039942 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీ కళాశాలల ప్రిన్సిపాల్ డాక్టర్ సిరికొండ శ్రీనివాసాచారి, అధ్యాపకులు శివాజీ, సూర సతీశ్, మధుసూదన్, రవికుమార్, హబీబ్, యశోద, శ్రీలత, తిరుపతి పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- కలెక్టర్ ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, సెప్టెంబర్ 12: జిల్లా, మండల పరిషత్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు సమన్వయంతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్, జడ్పీ ప్రత్యేక అధికారి ప్రావీణ్య అన్నారు. గురువారం జిల్లా పరిషత్ హాల్‌లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీడీవో, సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 58 అభివృద్ధి పనులకు రూ.1.31 కోట్లు కేటాయించామని, తాగునీరు, పారిశుధ్యం నిర్వహణలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, మండల పరిషత్‌లు అదనపు వనరులు సమకూర్చుకోవడానికి మార్గాలను ఆలోచించుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్ ఆవరణలోని భవనానికి మరమ్మతు చేయించి సీనియర్ సిటిజన్స్ కోసం కేర్ సెంటర్‌ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో రవి పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంల వద్ద బందోబస్తు పటిష్టంగా ఉండాలి

ఈవీఎం గోదాంల వద్ద పోలీసుల బందోబస్తు పటిష్టంగా ఉండాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం ఆమె ఎనుమాముల మార్కెట్‌లోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాములను తనిఖీలు చేశారు. రికార్డుల నిర్వహణతో పాటు సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 12: రాష్ట్రంలో వరద బాధితులను కేంద్రం వెంటనే ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. ఈమేరకు సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హనుమకొండలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరదలతో నష్టపోయిన వారికి ఎలాంటి పరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నదని అన్నారు. జాతీయ విపత్తుగా గుర్తించి రైతులను, నిరాశ్రయులను ఆదుకోవాలని, వెంటనే రూ. పది వేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేశ్, మండల కార్యదర్శి ఏశబోయిన శ్రీనివాస్, నాయకులు మునిగాల భిక్షపతి, జక్కు రాజుగౌడ్, కొట్టాపాక రవి, సారంగపాణి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, అనుకారి అశోక్, ప్రణీత్ గౌడ్, గడ్డం రాజనర్సు, కండే నర్సయ్య, రొంటాల శ్యామ్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా రవీందర్

శాయంపేట, సెప్టెంబర్ 12: పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా శాయంపేట గ్రామానికి చెందిన మారెపల్లి రవీందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటించిన కమిటీలో శాయంపేటకు ప్రాతినిధ్యం దక్కింది. మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన వైద్యుల వెంకట రాజిరెడ్డి, గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన శానం కుమారస్వామి వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్లుగా నియమితులయ్యారు. ఇంతకు ముందు శాయంపేట మండలానికి ఏఎంసీ చైర్మన్, రెండు సార్లు వైస్ చైర్మన్ పదవులు దక్కాయి. మరోసారి వైస్ చైర్మన్ శాయంపేటకు రావడం గమనార్హం.

సీతారాం ఏచూరి మృతి తీరని లోటు : ఎంపీ కావ్య

వరంగల్, సెప్టెంబర్ 12 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరని లోటు అని వరంగల్ ఎంపీ కడియం కావ్య ఒక ప్రకటనలో తెలిపారు. చదువుకునే రోజుల నుంచి ఆయన లౌకిక శక్తుల ఐక్యతకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన మృతిపై సంతాపం తెలుపుతూ, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

రక్తదానం చేయడం అభినందనీయం

రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి

రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న రెడ్‌క్రాస్ చైర్మన్

వరంగల్, సెప్టెంబర్ 12 : తలసేమియా వ్యాధిగ్రస్తులైన చిన్నారుల కోసం రక్తదానం చేయడం అభినందనీయమని హనుమకొండ రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్‌రెడ్డి అన్నారు. గురువారం న్యూసైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై రక్తదానం చేసిన విద్యార్థులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందజేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కమలాకర్, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు మదన్ మోహన్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

22న ఉమ్మడి జిల్లా చెస్ ఎంపిక పోటీలు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 12: ఈనెల 22న హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాంగణంలో అండర్-15 బాలబాలికలకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1, 2009న, ఆ తర్వాత జన్మించినవారు ఈ పోటీలకు అర్హులని, గెలుపొందిన నలుగురు బాలురు, నలుగురు బాలికలు నవంబర్‌లో వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9059522986 సెల్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

'రైస్‌మిల్లర్స్' కార్యవర్గం ఎన్నిక

వరంగల్, సెప్టెంబర్ 12: రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కార్యవర్గాన్ని ఎర్రబెల్లి వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్ది ప్రవీణ్‌కుమార్ గౌడ్, కార్యదర్శిగా రాధిక, కోశాధికారిగా చౌళ్ల లక్ష్మణ్ రావు, ఉపాధ్యక్షుడిగా నూక సంతోష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పెండ్యాల ప్రసాద్, ఈసీ మెంబర్లుగా కొమురవెల్లి చంద్రశేఖర్, రవిమోహన్, రమారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం కాల పరిమితి మూడేళ్లు ఉండనుంది. ఎన్నికలను పెద్ది వెంకటనారాయణ గౌడ్, కుందారపు రవీందర్‌రెడ్డి, నిప్సాని సత్యనారాయణలు పర్యవేక్షించారు.

ఇసుక దొంగిలించిన ముగ్గురిపై కేసు

హసన్‌పర్తి, సెప్టెంబర్ 12: ఇసుకను దొంగిలించిన ముగ్గురిపై కేసు నమోదైంది. సీఐ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మడిపల్లికి చెందిన అంచూరి విజయ్‌కుమార్(47) కంపౌండ్, షెడ్ నిర్మాణం కోసం సుమారు రూ.60వేల విలువైన 48 టన్నుల ఇసుకను తన భూమిలో డంప్ చేశాడు. ఆ ఇసుకను రాత్రి ట్రాక్టర్‌లో లకావత్ రాజు, లకావత్ జ్యోతి, కన్నెబోయిన నాగరాజు అపహరించుకుపోయారు. విజయ్‌కుమార్ గురువారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నిట్‌లో పరిపాలన భవనం ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థులు

నిట్‌లో పరిశోధక విద్యార్థుల ఆందోళన

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 12: నిట్‌లో పరిశోధక విద్యార్థులు ఆందోళన చేపట్టారు. డైరెక్టర్‌కు వ్యతిరేకంగా పరిపాలన భవనం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. రాత్రింబవళ్లు పరిశోధనలు చేస్తుంటే బయోమెట్రిక్ అటెండెన్స్‌తో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఫెలోషిప్ విడుదల చేయడంలేదని, ప్రతి నెలా స్టైపెండ్ విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన హౌస్ రెంట్ అలవెన్స్ విద్యార్థులకు అందించడంలేదని, క్వార్టర్స్‌లో కనీస సౌకర్యాలు, నీటి సరఫరా లేదని, భవన రిపేర్ కోసం పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించి న్యాయం చేసే వరకు ఆందోళన కొనసాగుతుందని, అవసరమైతే నిట్ ప్రధాన గేట్ ఎదుట ఆమరణ దీక్షకు కూడా సిద్ధపడతామని వారు హెచ్చరించారు.

నలుగురికి సమాజ సేవ శిక్ష

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడినందుకే..

కాజీపేట, సెప్టెంబర్ 12: మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురు వ్యక్తులను కాజీపేట ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని న్యాయమూర్తి ఎదుట హాజరు పరచడంతో రెండురోజుల సమాజ సేవ చేయాలని శిక్ష వేసిన ఘటన గురువారం జరిగింది. ట్రాఫిక్ సీఐ నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాఫిక్ సిబ్బంది పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, ప్రతాప్ మనోహర్, దండుగుల వెంకటేశ్, ఏడ్ల సందీప్, అల్లం దాసు వెంకటయ్య పట్టుబడ్డారు. వీరిని కోర్టు కానిస్టేబుల్ కుమార్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ విద్యాసాగర్‌రావు ఎదుట హాజరు పరుచగా రెండు రోజుల సమాజ సేవ చేయాలని తీర్పునిచ్చారు. దీంతో వారిని కాజీపేట తహసీల్దార్ ఎదుట హాజరుపరిచామని తెలిపారు.

దక్షిణాసియా దేశాల సదస్సులో ఆదర్శ కాలనీ

నయీంనగర్, సెప్టెంబర్12: న్యూఢిల్లీలో ఈ నెల 10 నుంచి 13వరకు ఫ్రెష్ వాటర్ యాక్షన్ నెట్‌వర్క్ సౌత్ ఆసియా (ఎఫ్ఏఎన్ఎస్ఏ) కంక్లేవ్ జరుగగా, రాష్ట్ర ప్రతినిధిగా ఆదర్శ కాలనీ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత వేణు పాల్గొని పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. కాలనీలో సెప్టెక్ ట్యాంకుల క్లీనింగ్‌కు చేపట్టిన యాక్షన్ ప్లాన్, ప్రచారం చేసిన విధానం, ఎదురైన సవాళ్లు, మారి, ఆన్కీ సంస్థలు అందించిన నాలెడ్జ్ అండ్ టెక్నికల్ సపోర్టు మొదలైన విషయాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఫాన్సా ప్రాంతీయ కన్వీనర్, మారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామిశెట్టి మురళి, ఫాన్సా రాష్ట్ర చాప్టర్ కన్వీనర్ మండల పరశురాములు, సీనియర్ సోషల్ ఆక్టివిస్ట్, సివిల్ సొసైటీ కో కన్వీనర్ అనితారెడ్డితోపాటు వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కూలిన పెంకుటిల్లు.. భార్యాభర్తలకు గాయాలు

కాజీపేట, సెప్టెంబర్ 12: కాజీపేట పట్టణం విష్ణుపురిలో ఇటీవల కురిసిన వర్షాలతో శిథిలావస్థకు చేరిన పెంకుటిల్లు గురువారం కూలడంతో భార్యాభర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఠాకూర్ రాజేందర్ సింగ్(70) తన కుటుంబంతో కలిసి శిథిలావస్థకు చేరిన పెంకుటింట్లో ఉంటున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లంతా తడిసింది. బుధవారం రాజేందర్‌సింగ్, ఆయన భార్య అన పూర్ణ(65) నిద్రపోగా గురువారం తెల్లవారుజామున ఇల్లు కూలడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు వెంటనే వారిని దవాఖానకు తరలించారు. కూలిన ఇంటిని అధికారులు పరిశీలించి ఇంటిని మంజూరు చేయాలని బాధితులు కోరారు.

PUBLIC NOTICE

Under the instruction of my client Nirudyoga Nivarana Foundation (regd year 2022) Address: H.No.6-81-1/2 Saroornagar, Ameerpet, Hyderabad rep by Its president K. Ravi Varma, It is to inform all the general in public that, 1) Bhukya Sudheer, S/o. Ravi, Post: Warangal District Manager, R/o. H.No. 3-24 Jangalapally Thanda, Narsampet, Muthojipet, Warangal, 2) Mood Sandeep, S/o. Venkanna, Post Joint Secretary, R/o. Gudur Village, Govindhapur, Apparajupally, 3) Tejavath Arun Kumar, S/o.Manaya, Post Hyderabad District Manager, R/o. Chandrugudem, Gudur, Mahabubabad District, are already removed their membership and Discharged their designation and posts on 01-08-2024 in my client's organization, and hereinafter the above said persons are no way concern with my client's organization. If any bodies have any claim, it may be treated as null and void and not binding on my client organization.

Hence this publication

Sd/- **KONGARA ANIL KUMAR**
HIGH COURT ADVOCATE,
H.No. 1-1-1110/1, Fathimanagar,
Kazipet, Hanamkonda.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT HYDERABAD
OS No. 2913 of 2021

Between :
M/s. ICICI Bank Limited ...Plaintiff
And
Thammy Shetty Manoj Kumar ...Defendant

To,
THAMMY SHETTY MANOJ KUMAR S/o. Ravi Kumar Thammishetty, H. No. 2-103, Damaravancha, Near Main Road, Hanmakonda, Warangal- 506134.

Please take Notice that the above OS No. 2913 of 2021 is stand posted to 01.10.2024 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. If you fail to appear, then the matter will be heard in your absence.
Hyderabad, 05.09.2024

(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Advocate

నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్

శాయంపేట: చలివాగు బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీపీవో లక్ష్మీరమాకాంత్

ఆత్మకూరు/శాయంపేట, సెప్టెంబర్ 12: వినాయకుడి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్ అన్నారు. శాయంపేట మండలంలోని ప్రగతిసింగారం చలివాగు, శాయంపేట లోని దేవుని చెరువు, ఆత్మకూరు మండలం కటాక్షపురం పెద్ద చెరువు వద్ద జరుగుతున్న నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి వినాయక నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈనెల 16న నిమజ్జనాలను రాత్రి త్వరగా పూర్తయ్యేలా మండపాల నిర్వహకులకు సూచించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఇంటి పన్నుల వసూళ్లపై కార్యదర్శిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డీఎల్పీవో షర్ఫుద్దీన్, ఎంపీవోలు విమల, రంజిత్‌కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



భీమదేవరపల్లి: సన్మానించిన స్వాతంత్ర్య సమరయోధులతో సీపీఐ నాయకులు

సాయుధ పోరాటయోధులకు ఘన సత్కారం

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి, సెప్టెంబర్ 12: సీపీఐ ఆధ్వర్యంలో 76వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరుకు అంకురార్పణ జరిగి నేటికి 77ఏళ్లు పూర్తయిందని తెలిపారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధులను ముల్కనూరులో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్, నాయకులు లక్ష్మణ్, మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి, మోతె లింగారెడ్డి, కామెర వెంకటరమణ, మర్రి శ్రీనివాస్, కొంటెపాక రవి, గడ్డం రాజనర్సు, శ్యామ్, నిమ్మల మనోహర్, తండా మొండయ్య, మర్రి విజయ్, బొంత మల్లయ్య, ఇంజాల పోషయ్య, పిన్‌రెడ్డి మోహన్‌రెడ్డి, పొనగంటి అశోక్‌రావు, పవన్, రాజు, జూపాక రవీందర్, వేముల కుమారస్వామి, గడ్డం లలిత పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శ' పనుల పూర్తెప్పుడు?

- పాఠశాలలు ప్రారంభమైనా అసంపూర్తిగానే..
- అధికారుల పర్యవేక్షణ లోపం
- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

హౌసుబుజుర్గులో మొదలుకాని మరమ్మతులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 12: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భవన మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా సకాలంలో పూర్తి కాలేదు. పాఠశాలలు ప్రారంభమైనా అసంపూర్తిగానే ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక వసతుల కోసం 25 పాఠశాలలకు రూ.65.95లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటితో పాఠశాల మరమ్మతులు పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాల్సిన ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాఠశాల ప్రారంభమై నాలుగు నెలల గడుస్తున్నా నేటికీ కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కాలేదు. హౌసుబుజుర్గు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రూ.లక్షా 70వేలు మంజూరైనా ఇప్పటివరకు పనులు మొదలు పెట్టలేదు. విద్యార్థులు తాగునీరు లేక అవస్థలు పడుతున్నారు. మల్కపేట పాఠశాలకు రూ.8.45లక్షలు, కొత్తగట్టుకు రూ.1.70లక్షలు, అగ్రంపహాడ్‌కు రూ.4.30 లక్షలు, లింగమడుగుపల్లికి రూ.1.95లక్షలు, నాగయ్యపల్లికి రూ.8.45లక్షలు, కామారానికి రూ.6.45లక్షలు, పెంచికలపేటకు రూ.2.25లక్షలు, తిరుమలగిరికి రూ.6.45లక్షలు, గూడెప్పాడ్‌కు రూ.5.25లక్షలు, నీరుకుళ్ల ప్రాథమిక పాఠశాలకు రూ.1.70లక్షలు, ఉన్నత పాఠశాలకు రూ.9.20లక్షలు, కందిబండ ఉన్నత పాఠశాలకు రూ.1.70లక్షలు, ఒగ్గోనిపల్లికి రూ.1.70లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. పనులు చేయించాల్సిన ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందగా తయారైంది. అడ్వాన్స్‌గా కొంత నిధులు ఇచ్చినప్పటికీ పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు లేక పోవడంతో ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB TECHNICIANS-BOYS,
★PHARMACY BOYS (మందుల షాపు)
★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు రసజ్ఞ

విద్యార్థిని రసజ్ఞను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సరిత

హసన్‌పర్తి, సెప్టెంబర్ 12: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎల్లాపూర్ శివారులోని మహాత్మా జ్యోతిబా పూలే వర్ధన్నపేట(ఎంజేపీ) పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న గాదె రసజ్ఞ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం సరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచిందన్నారు. ఈనెల 13 నుంచి 24 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో రసజ్ఞ ఆడనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రసజ్ఞను పాఠశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ స్వప్నతోపాటు అధ్యాపకులు అభినందించారు.

గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి, అధ్యాపకులు

గణపతికి 108 రకాల ప్రసాదాల నైవేద్యం

హసన్‌పర్తి, సెప్టెంబర్ 12: అనంతసాగర్ శివారులోని సుమతీ రెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి ఆధ్వర్యంలో గురువారం 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఏవో వేణుగోపాల స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'విజిలెన్స్ విచారణ జరిపించాలి'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 12: కేయూ పరిధిలోని వివిధ విభాగాల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో రూ.40కోట్ల డబ్బులను దారి మళ్లించి అవినీతికి పాల్పడ్డ గత వీసీ, రిజిస్ట్రార్‌పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని పార్ట్‌టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోల్తి కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. కేయూలో అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15ఏళ్లు దాటినా ఇప్పటివరకు రెగ్యులర్ కోర్సుగా మార్చకుండా జాప్యం చేస్తున్నారని, వెంటనే రెగ్యులర్ కోర్సులుగా మార్చాలన్నారు. ఫుల్‌వర్క్ లోడ్‌తో పనిచేస్తున్న 146 మంది పార్ట్‌టైం అధ్యాపకులను వెంటనే కాంట్రాక్ట్ చేయాలన్నారు. జనరల్ సెక్రటరీ డాక్టర్ నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, సలహాదారులు సుమంత్, శ్యామ్‌సుందర్, చారి, రజినీకాంత్, మాణిక్యం పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్ ఎదుట ఆందోళన

వైద్యుల నిర్లక్ష్యంతో పాప మృతిచెందిందని కుటుంబసభ్యుల ఆరోపణ

హాస్పిటల్ ఎదుట ఆందోళన చేస్తున్న సాయిశ్రీ కుటుంబ సభ్యులు, బంధువులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 12 : వైద్యుల నిర్లక్ష్యంగానే పాప మృతిచెందిందని ఆరోపిస్తూ హనుమకొండలోని డాల్ఫిన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎదుట కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా ఇస్సిపేటకు చెందిన జన్ను సాయిశ్రీ(6) జ్వరంతో బాధపడుతుండగా, ఈనెల 9న హాస్పిటల్‌కు తీసుకురాగా